భావి తరాల భవితవ్యం అంగన్‌వాడీ టీచర్ల చేతుల్లోనే : కలెక్టర్

సూర్యాపేట, సెప్టెంబర్ 26 : భావి తరాల భవితవ్యం అంగన్‌వాడీ టీచర్ల చేతుల్లో ఉందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సూర్యాపేటలోని జే ఫంక్షన్‌హాల్‌లో గురువారం ఏర్పాటు చేసిన ఐసీడీఎస్ ప్రాజెక్టు సూర్యాపేట అర్బన్ పోషణ్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మూడేండ్ల నుంచి ఐదేండ్ల వరకు పిల్లల మెదడు అభివృద్ధి చెందడానికి పోషకాహారం చాలా అవసరమన్నారు. అనంతరం కలెక్టర్ చేతుల మీదుగా సామూహిక అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించడంతో పాటు బాలెంల, రత్నాపురం, సూర్యాపేట కబేలా బజార్ అంగన్‌వాడీ టీచర్లకు ఉత్తమ సేవలకు మెమెంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, ప్రాజెక్టు సీడీపీఓ సుబ్బలక్ష్మి, మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, టీచర్లు పాల్గొన్నారు.

క్రమం తప్పకుండా పోషకాహారాన్ని తీసుకోవాలి : తాసీల్దార్

మేళ్లచెర్వు, సెప్టెంబర్ 26 : గర్భిణీలు, బాలింతలు పోషకాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని తాసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ ఖాజా అజ్గర్ అలి అన్నారు. పోషణ్ అభియాన్‌లో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం

ప్రతిజ్ఞ చేయిస్తున్న తాసీల్దార్ జ్యోతి

మండల కేంద్రంలో ఉమ్మడి మేళ్లచెర్వు మండలానికి చెందిన గర్భిణీలకు సామూహిక శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఓ గోపి, కోదాడ సీడీపీఓ పారిజాతం, సూపర్‌వైజర్లు వెంకటరమణ, హబీబున్నీసా, సరిత, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

వైద్య రంగంలో ఫార్మాసిస్టుల పాత్ర కీలకం : ప్రిన్సిపాల్ జయలత

సూర్యాపేట రూరల్, సెప్టెంబర్ 26 : వైద్య రంగంలో ఫార్మాసిస్టుల పాత్ర కీలకమని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ జయలత అన్నారు. పట్టణ పరిధిలోని రాయిన్‌గూడెం గ్రామ సమీపంలోని వికాస్ ఫార్మసీ కళాశాలలో గురువారం

వికాస్ కళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్స్‌పాల్ జయలత

నిర్వహించిన అంతర్జాతీయ ఫార్మాసిస్టుల దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మన దేశంలో ఏటా రెండు లక్షల మంది విద్యార్థులు ఫార్మసీ, డ్రగ్ విభాగాల్లో బయటకు వస్తున్నారని, వీరికి వంద శాతం ఉద్యోగాలు లభిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కృష్ణయ్య, ఫార్మసీ కళాశాలల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె. రామదాసు, ప్రిన్స్‌పాల్ ఆడెపు రమేశ్, డాక్టర్లు కిషోర్, నీలమ్మ, దేవులపల్లి వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య తీర్చాలని డీఈఈకి వినతి

మునగాల, సెప్టెంబర్ 26 : మండల పరిధిలోని కొక్కిరేణి జయభారతి లిఫ్ట్ ఇరిగేషన్ ఎల్-30, 31లో కరెంట్ సమస్యను పరిష్కరించాలని సంబంధిత రైతులు గురువారం హుజూర్‌నగర్ డీఈఈ వెంకటకృష్ణకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా లిఫ్ట్ చైర్మన్

డీఈఈకి వినతి పత్రం అందిస్తున్న రైతసంఘం నాయకులు

మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ ఎల్-30,31 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రభుత్వ ట్రాన్స్‌ఫార్మర్లలో సీటీ, బీటీ కాయలు, కేబులు వైర్ దెబ్బతిని సరిపడా విద్యుత్ సప్లయ్ కాకపోవడంతో మోటార్లు నడువడం లేదన్నారు. దీంతో సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని తక్షణమే ఏబీ స్విచ్ కేబుల్ వేసి విద్యుత్ సరఫరా చేసి పంటలను రక్షించాలని కోరారు. స్పందించిన అధికారి మరమ్మతులు చేపడుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘ రాష్ట్ర నాయకుడు పల్లె వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకన్న, బ్రహ్మం, సైదులు, సైదులు పాల్గొన్నారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : సీఐటీయూ

గరిడేపల్లి, సెప్టెంబర్ 26 : హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు ఎస్‌కే యాకూబ్ డిమాండ్ చేశారు. గడ్డిపల్లి రైస్‌మిల్‌లో కార్మికులతో సమావేశం నిర్వహించి స్థితిగతులపై మాట్లాడారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు కార్మిక చట్టాలు ఉపయోగకరంగా లేవని వాటిని రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో బి.సుధాకర్, ఎన్.సత్తయ్య, జి.రాంబాబు, వెంకట్‌రెడ్డి, సైదా హుస్సేన్, మల్లయ్య, వెంకన్న తదితరులు న్నారు.

సస్పెన్షన్‌ను నిరసిస్తూ పంచాయతీ కార్యదర్శుల నిరసన

చిలుకూరు, సెప్టెంబర్ 26 : నల్లగొండ జిల్లాలో గడ్డి కోసే యంత్రాలు, ఫాగింగ్ మిషన్లు కొనలేదనే కారణంతో ఎంపీడీఓ, ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను కలెక్టర్ సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ చిలుకూరు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్యదర్శులు గురువారం నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలోఎంపీడీఓ గిరిబాబు, ఎంపీఓ జగదీశ్, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఎంపీడీఓ పవన్‌కుమార్, ఏపీఓ ఉపేందర్, డీటీ దీపిక పాల్గొన్నారు.

రైతులకు పరిహారం అందించాలి : సీపీఐ

నేరేడుచర్ల, సెప్టెంబర్ 26 : వరద బాధితులకు నష్టపరిహారం అందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక తాసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం సీపీఐ అనుబంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో

తాసీల్దార్ సైదులుకు వినతి ప్రతం అందిస్తున్న సీపీఐ నాయకులు

ధర్నా నిర్వహించి వినతి పత్రం అందించారు. నాయకులు ఎల్లబోయిన సింహాద్రి, శ్రీనివాస్ రెడ్డి, రావుల సత్యం, చిలకరాజు శ్రీను, లక్ష్మి, ఊదర వెంకన్న ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ప్లాటు అమ్మబడును

సూర్యాపేట, తాళ్ళగడ్డలో 356 చ||గ, (32 ఫీట్స్/100 ఫీట్స్) 3 ఫేస్ రోడ్స్ గల ప్లాట్ అమ్మకమునకు గలదు. చ||గ|| 20K ఆసక్తి గలవారు సంప్ర||9666592626.

BUSINESS OFFER

NLG-

★ పెట్టుబడి పెట్టండి.. ప్రతిరోజూ సాయంత్రం లాభాలు పొందండి... వ్యాపారం చేయాలనుకునే వారికి అవకాశం. ఆఫీస్: ఎల్.బి.నగర్, హైదరాబాద్. 8897651635.

NT-338767

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	చౌటుప్పల్ : 9182777638

సూర్యాపేట : కలెక్టరేట్‌లో చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎమ్మెల్యే మందుల సామేల్

కోదాడలో చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పించి జోహార్లు అర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తుంగతుర్తిలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలి

• కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, సెప్టెంబర్ 26 : చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌తో కలిసి నిర్వహించారు. ఆమె పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలిపేందుకే ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ గడీల్లో గడ్డి మొలవాలని ఎదురించిన మహిళ ఐలమ్మ అని కొనియాడారు. తుంగతుర్తిలో ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, మున్సిపల్ మాజీ చైర్మన్ జుట్టుకొండ, అధికారులు అనసూర్య, శంకర్, లత, దున్న శ్యామ్, సట్టు నాగయ్య, ఉపేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఐలమ్మ స్ఫూర్తితో ప్రభుత్వంపై పోరాడుదాం : బీఆర్‌ఎస్

కోదాడ : వీర వనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఆరు గ్యారెంటీల పేరుతో గద్దెనెక్కి వాటిని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడుదామని బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు షేక్ నయీమ్, సీనియర్ నాయకుడు పైడిమర్రి సత్తిబాబు అన్నారు. పట్టణంలోని మున్సిపాలిటీ ఎదురుగా ఉన్న ఐలమ్మ విగ్రహానికి గురువారం పార్టీ నాయకులతో కలిసి నివాళులర్పించారు. అదే విధంగా స్థానిక కేఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రమణారెడ్డి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మేదర లలిత, పిట్టల భాగ్యమ్మ, ఎండీ ఇమ్రాన్‌ఖాన్, కర్ల సుందర్ బాబు, సుంకర అభిదర్ నాయుడు, కాసాని మల్లయ్యగౌడ్, చలిగంటి వెంకట్, చీమ శ్రీనివాస్‌రావు, నాగరాజు, ఉపేందర్ యాదవ్, షేక్ అబ్బు, షేక్ అరీఫ్, గొర్రె రాజేశ్, షేక్ మజాహర్ పాల్గొన్నారు.

• కోదాడటౌన్ : రజక సంఘం నాయకులు సట్టు ఎల్లయ్య, నరేందర్, నాగేశ్వర్‌రావు, కోటయ్య, డీఎన్ స్వామి, పెద్దారపు నాగేశ్వర్‌రావు, పాపయ్య వాళులర్పించారు.

• పాలకవీడు : మండల కేంద్రంలో నాయకులు అనంతప్రకాశ్, పగడాల మట్టేశ్, ఎల్లయ్య, కొండా శ్రీను, బ్రహ్మాచారి, సైదులు, వెంకన్న, వెంకటయ్య నివాళులర్పించారు.

• నేరేడుచర్ల : మండలంలోని స్థానిక ప్రధాన కూడలి వద్ద ఐలమ్మ చిత్రపటానికి కొదమగుండ్ల నగేశ్, ధూళిపాళ ధనుంజయనాయుడు, శ్రీను, వెంకట్, నవీన్, సింహాద్రి, శ్రీనివాస్ రెడ్డి నివాళులర్పించారు. అదే విధంగా మున్సిపల్ కారాలయంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్‌పర్సన్ అలక సరిత ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.

• హుజూర్‌నగర్ : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి వీర మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ యాకూబ్ పాష, సీనియర్ అసిస్టెంట్ రంగారావు, ఆర్పీలు నివాళులర్పించారు.

• నడిగూడెం : మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి నాయకులు శ్రీనివాస్, వీరస్వామి, వెంకన్న, గుండు విజయరామారావు, కంభంపాటి శ్రీను, లింగరాజు నివాళులర్పించారు.

• కోదాడ రూరల్ : పట్టణ పరిధిలోని కొమరబండ సమీపంలో గల మహాత్మజ్యోతిబా పూలె బీసీ గురుకుల పాఠశాలలో ఐలమ్మ చిత్రపటానికి ప్రిన్సిపాల్ కె. శోభారాణి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏటీపీ గోపాలకృష్ణ, నరేశ్, అప్పారావు, రవి, బ్రహ్మాచారి, జ్యోతి, రాధిక, శిరీష పాల్గొన్నారు.

• చింతలపాలెం : మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఐలమ్మ చిత్రపటానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి నివాళ్లులర్పించారు. ఆయన వెంట పార్టీ జిల్లా కార్యదర్శి నాగార్జునరెడ్డి, పల్లె వెంకట్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

• బొడ్రాయిబజార్ : చాకలి ఐలమ్మ చిత్రపటానికి సూర్యాపేటలో రజక సంఘం నాయకులు రాచూరి ప్రతాప్, సట్టు నాగయ్య, సట్టు శంకర్, మల్లయ్య, కోడూరి సైదులు, సైదమ్మ, పద్మ, నిలీమ, కోటయ్య, ఆదర్శ యూత్ సభ్యులు పాల్గొన్నారు. హైదరాబాద్, సూర్యాపేట ట్యాంక్‌బండ్‌లపై ఐలమ్మ విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు.

• తిరుమలగిరి : మండల కేంద్రంలో ఐలమ్మ చిత్రపటానికి ఎంపీడీఓ లాజర్, మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ నివాళులర్పించారు. ఎంపీఓ బీమ్ సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

• తుంగతుర్తి : మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం, మెయిన్‌రోడ్డుపై రజక సంఘం నాయకులు, మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఐలమ్మ విగ్రహానికి వేర్వేరుగా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, రజక సంఘం నాయకులు పూసపెల్లి యాదగిరి, పూసపెల్లి శ్రీనివాస్ ఉన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలు, గునిగంటి సంతోశ్. గోపగాని శ్రీనివాస్ గౌడ్, మల్లెపాక వెంకన్న, ఆంగోతు నరేశ్, గుగులోతు వీరోజీ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కోదాడ రూరల్ : ఎంజేపీబీసీ గురుకుల కళాశాలలో ఐలమ్మ జయంతి వేడుకలు

చింతలపాలెంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి

అక్రమంగా ఇసుక రావాణా చేస్తే కఠిన చర్యలు : తాసీల్దార్

మోతె, సెప్టెంబర్ 26 : పాలేరు వాగులో అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను రావాణా చేస్తే చర్యలు తప్పవని తాసీల్దార్ సంఘమిత్ర అన్నారు. మండల పరిధిలోని ఉర్లుగొండ, నరసింహాపురం గ్రామాల్లో 30 ట్రాక్టర్ల ఇసుక డంప్, రావి



ఉర్లగొండ వద్ద ఇసుక డంప్ సీజ్ చేస్తున్న తాసీల్దార్ సంఘమిత్ర

కుంట తండాలో ఇసుక ట్రాక్టర్‌ను గురువారం ఆమె సీజ్ చేసి మాట్లాడారు. ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు సమీపంలో నిల్వ చేసుకున్నట్లు అందిన సమాచారం మేరకు దాడులు జరిపి సీజ్ చేసి కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఆమె వెంట ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి, సిబ్బంది సుధాకర్, మన్సూర్ అలీ ఉన్నారు.

ఆర్థికసాయం

అర్వపల్లి, సెప్టెంబర్ 26 : మండల పరిధిలోని పర్సాయపల్లి గ్రామానికి చెందిన ఎల్లయ్య అకాల మరణం చెందగా ఆయన కుటుంబ సభ్యులకు గురువారం బీఆర్‌ఎస్ నాయకులు 50కేజీల బియ్యం, రూ.8వేలు ఆర్థిక

ఆర్థికసాయం అందిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

సాయాన్ని అందించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి : ఎస్ఈ వెంకటేశ్వర్లు

మోతె, సెప్టెంబర్ 26 : గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎస్ఈ వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవన్‌లో మిషన్ భగీరథ ఆధ్వర్యంలో చివ్వెంల, మోతె, మండల క్లస్టర్లకు సంబంధించిన మంచినీటి సహాయకులకు గురువారం శిక్షణ తరగతులను నిర్వ

స్త్రీ శక్తి భవన్‌లో మాట్లాడుతున్న ఎస్ఈ వెంకటేశ్వర్లు

హించారు. శిక్షణ తరగతుల్లో భాగంగా మొదటి రోజు పైప్ లైన్ లీకేజీ, అను సంధానించడం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఈ పాండు, ఎంపీడీఓ ఆంజనేయులు, ఏఈ మణికంఠ, ఈఈ అరుణాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నృసింహుడి నిత్యకల్యాణం

మఠంపల్లి,సెప్టెంబర్ 26 : మండల పరిధిలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నృసింహుడి నిత్యకల్యాణం గురువారం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఆలయ పురవీధుల్లో గరుడ వాహనంపై స్వామి వారిని ఊరేగించారు. కార్యక్రమాల్లో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి



గరుఢ వాహనంపై స్వామి వారి ఊరేగింపు

మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలి : రవీందర్‌రావు

సూర్యాపేట అర్బన్, సెప్టెంబర్ 26 : ఆర్టీసీలో ప్రజలకు అందించే కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని కార్గో ఇన్‌చార్జి సి.రవీందర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం బస్టాండ్ నుంచి వాణిజ్య భవన్ వరకు నిర్వహించిన ర్యాలీలో ఆయన హాజరై మాట్లాడారు. శ్యామ్,



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న కార్గో సిబ్బంది

జానీ పాషా, హరిలాల్, పీఎన్ రావు, సురేశ్, రమేశ్, వంశీ, భరత్, నాగరాజు పాల్గొన్నారు.

28న అక్షర అవార్డులు ప్రదానం

సూర్యాపేట అర్బన్, సెప్టెంబర్ 26: ఈ నెల 28న అక్షర అవార్డులు ప్రదానం చేయనున్నట్లు ఆ ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి రంగంలో ప్రతిభావంతులను గుర్తించి వారికి పురస్కారాలను అందించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్ అండ్ ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. నాగయ్య, ఉపేంద్రాచారి, తిరుమతి రెడ్డి, కాళిదాసు, యూసుఫ్, నజీర్ పాష పాల్గొన్నారు.

వసతి గృహాన్ని ఎమ్మెల్యే సామేల్ పరిశీలన

అర్వపల్లి, సెప్టెంబర్ 26 : జాజిరెడ్డిగూడెం సోషల్ వేల్ఫేర్ బాలికల వసతి గృహం, బాలెంల గ్రామంలోని అద్దె భవనంలో ఉన్న వసతి గృహాన్ని గురువారం ఎమ్మెల్యే మందుల సామేల్ ఆకస్మిక తనఖీ చేసి రికార్డులు, మెనూ, వంటలను పరిశీలించారు. అనంతరం సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

నవోదయలో ప్రవేశాలకు దరఖాస్తులు

సూర్యాపేట అర్బన్, సెప్టెంబర్ 26 : 2025-26 విద్యా సంవత్సరానికి గాను జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశాలకు ఎంపిక పరీక్షకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందని డీఈఓ అశోక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అసక్తి కలిగిన విద్యార్థులు అక్టోబర్ 7 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. http;novodaya.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు పంపవచ్చునని పేర్కొన్నారు.

ఎంఈఓకు సన్మానం

నేరేడుచర్ల, సెప్టెంబర్ 26 : ఎంఈఓగా అదనపు బాధ్యతలు స్వీకరించిన దిర్శించర్ల జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం పుట్లూరి సత్యనారాయణరెడ్డిని, ఉత్తమ ఉపాధ్యాయుడు నకిరేకంటి విజయకుమార్‌ను, పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసి రిటైర్డ్ అయిన కోటిరెడ్డిని గురువారం తోటి ఉపాధ్యాయులు పాఠశాలలో సన్మానించారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

నేరేడుచర్ల , సెప్టెంబర్ 26 : మండలంలోని పెంచికల్ దిన్న పాఠశాలలో విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాత రాపోలు నవీన్ కుమార్ గురువారం పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రామస్వామి, హెచ్‌ఎం ఎల్లయ్య, సభ్యులు సైదిరెడ్డి, సూర్యనారాయణ, శ్రీనివాస్, నాగార్జున పాల్గొన్నారు.

నేటి ఉచిత కంటి వైద్య శిబిరం వాయిదా

తుంగతుర్తి, సెప్టెంబర్ 26 : మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో సూర్యాపేట లయన్స్ క్లబ్ వారి సౌజన్యంతో న్యాయవాది గూడిపురి వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నేడు నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరం అనివార్య కారణాల వల్ల వాయిదా వేస్తున్నట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. తదుపరి నిర్వహణ తేదీని త్వరలో తెలియ పరుస్తామని పేర్కొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఎస్ఐ

గరిడేపల్లి, సెప్టెంబర్ 26: మండలంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని ఎస్ఐ చలికంటి నరేశ్ అన్నారు. రిటైర్డ్ ఎంఈఓ నలబోలు వెంకట్‌రెడ్డి రూ.20వేల ఖర్చుతో అందించిన బారికేడ్లను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త నిర్వహణపై అవగాహన

నేరేడుచర్ల, సెప్టెంబర్ 26 : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపాలిటీలోని 12వ వార్డులో తడి చెత్త- పొడి చెత్త నిర్వహణపై మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్పీలు, వార్డు అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : 12వ వార్డులో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజలు, మున్సిపల్ అధికారులు

పంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు

స్వచ్ఛతా హీ సేవ భాగంగా నేరేడుచర్ల మండలంలోని కందులవారిగూడెం గ్రామ పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులకు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పెంచికల్‌దిన్న పీహెచ్‌సీ డాక్టర్ సౌమ్యశ్రీ, పంచాయతీ కార్యదర్శి శివకృష్ణ, వైద్య సిబ్బంది లీనా, హరికృష్ణసాగర్, జానమ్మ, స్వరూప, ఆశ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

• గరిడేపల్లి : మండల కేంద్రంలో స్వచ్ఛతా హీ సేవలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ అధ్యక్షతన బైక్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తాసీల్దార్ బండ కవిత, ఎంపీడీఓ సరోజ, ఎంపీఓ మౌలాన, ఏపీఓ సురేశ్, ఆర్ఐ రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

• హుజూర్‌నగర్: పట్టణంలోని ఎస్‌ఎస్పీ పాఠశాల విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యంపై మున్సిపల్ కమిషనర్ యాకుబ్ పాష అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. అశోక్, రాజశేఖర్ ఉన్నారు.

• చిలుకూరు : తాసీల్దార్ ధ్రువకుమార్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో గురువారం శ్రమదానం చేశారు. ఎంపీడీఓ గిరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

• చివ్వెంల : మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛతా హీ సేవలో భాగంగా ఎంపీడీఓ సంతోశ్ కుమార్ బైక్ ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీఓ దయాకర్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి ఉద్యమాలకు దిక్సూచి పీడీఎస్‌యూ : అఖిల్‌కుమార్

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 26 : విద్యార్థి ఉద్యమాలకు పీడీఎస్‌యూ దిక్సూచిగా నిలిచిందని ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్ అన్నారు. సంఘం 50 వసంతాల స్వర్ణోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని



పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు, విద్యార్థులు

60ఫీట్ల రోడ్డు నుంచి కొత్త బస్టాండ్ మీదుగా జ్యోతిరావు పూలే విగ్రహం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 30న హైదరాబాద్‌లోని ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించే పీడీఎస్‌యూ 50 ఏండ్ల స్వర్ణోత్సవ సభకు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం పూర్వ జిల్లా నాయకులు పిడమర్తి లింగయ్య, విజయ్, వినయ్, రాజు, మహిత, లత, రేణుక, మోహన్ ఉన్నారు.

సూర్యాపేట వాసికి ఆన్ రేటెడ్ ప్రిన్సెస్ ఆఫ్ ది వరల్డ్ అవార్డు

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 26 : సూర్యాపేట రాడికల్ చెస్ అకాడమీకి చెందిన చెస్ క్రీడాకారిణి దివ్య భవాని 2023లో నిర్వహించిన ఆన్ రేటెడ్ ప్రిన్సెస్ ఆఫ్ ది వరల్డ్ చదరంగ అవార్డు గెలుచుకుంది. ప్రస్తుతం హంగేరిలో జరుగుతున్న చెస్ ఒలంపియాడ్-2024లో క్రీడాకారిణి దివ్యకు చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్, ఏఐసీఎఫ్ ప్రెసిడెంట్ నితిన్ అవార్డు అందించారు. కోచ్ అనిల్‌కుమార్‌ను కూడా సన్మానించి ప్రశంసించారు.



విశ్వనాథ్ ఆనంద్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న దివ్య

విద్యార్థి మహాగర్జనను విజయవంతం చేయాలి : ఎస్‌ఎఫ్ఐ

బొడ్రాయిబజార్/చివ్వెంల, సెప్టెంబర్ 26 : విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నేడు హైదరాబాద్‌లో నిర్వహించే విద్యార్థి మహాగర్జనను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, జిల్లా కార్యదర్శి వినోద్ కుమార్ అన్నారు. స్థానిక ఎస్వీ డిగ్రీ కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీకాంత్ వర్మ మాట్లాడగా.. చివ్వెంలలో వినోద్‌కుమార్ మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో అక్కినపల్లి వినయ్, శ్రవణ్, మనోజ్, దినేశ్, వీరబాబు, గాయత్రి, జ్యోతి, శ్రీను, యశ్వంత్, నవీన్, మనోహర్, కుమార్ ఉన్నారు.

క్రీడలతో వయోవృద్ధులకు మానసికోల్లాసం : నర్సింహారావు

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 26 : వయోవృద్ధులకు క్రీడలతోనే మానసికోల్లాసమని జిల్లా సంక్షేమాధికారి నర్సింహారావు అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మహిళ, శిశు, వికలాంగులు, వయో వృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక వివేకానంద వృద్ధాశ్రమంలో అవగాహన కల్పించి క్యారమ్స్, చెస్, నడక పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి తల్లాడ కృష్ణమూర్తి, కోశాధికారి బండి శ్రీనివాస్, గౌరవ సలహాదారు కొత్త మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.